సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం । 19 । ఫిబ్రవరి । 2023



సోమశిలలో 64.133 టీఎంసీలు

సోమశిల: జలాశయంలో శనివారానికి 64.133 టీఎంసీలు ఉన్నాయి. 906 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. పెన్నార్‌డెల్టాకు 1,920 క్యూసెక్కులు, ఉత్తరకాలువకు 3, దక్షిణ కాలువకు 320, కండలేరుకు 50 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు)	రూ.58,330
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.5,210
3 శాతం జీఎస్టీతో	రూ.5,366
సవర (8 గ్రా)	రూ.42,928

గరిష్టం/కనిష్టం
32.1 /22.4

వాతావరణం

జిల్లాలో పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణంగా ఉన్నాయి. ఆదివారం వాతావరణం పొడిగా ఉంటుంది. గాలిలో తేమ 65శాతం ఉంది.

న్యూస్‌రీల్

ఎస్‌ఐ ప్రిలిమినరీ రాత పరీక్షకు పక్కాగా ఏర్పాట్లు

- నేడు జిల్లా వ్యాప్తంగా 16 కేంద్రాల్లో పరీక్ష
- హాజరుకానున్న 7,835 మంది అభ్యర్థులు

నెల్లూరు (క్రైమ్): ఎస్‌ఐ ఉద్యోగాల ప్రిలిమినరీ రాతపరీక్ష ఆదివారం జిల్లాలోని 16 కేంద్రాల్లో జరగనుంది. జిల్లా వ్యాప్తంగా 7,835 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు. మొదటి పేపర్ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, రెండో పేపర్ మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరగనుంది. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు అధికారులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాలి. నిర్ణీత సమయం దాటి ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని ఎస్పీ సీహెచ్ విజయారావు చెప్పారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ హాల్ టికెట్లతో పాటు ఫొటో గుర్తింపు కార్డు విధిగా తెచ్చుకోవాలి.

వాహనం ఢీకొని జింక మృతి

వెంకటాచలం: గుర్తుతెలియని వాహనం ఢీకొని జింక మృతిచెందిన ఘటన శనివారం తెల్లవారుజామున వెంకటాచలం సమీపంలో జరిగింది. స్థానికుల కథనం మేరకు.. వెంకటాచలం నుంచి సర్వేపల్లి వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం రోడ్డు దాటుతున్న జింకను ఢీకొంది. తీవ్రంగా గాయపడిన జింక అక్కడికక్కడే మృతిచెందింది. సమాచారం అందుకున్న అటవీ శాఖ సిబ్బంది జింక కళేబరాన్ని పూడ్చి పెట్టారు.

ప్రణవుడికి.. ప్రణమిల్లి



- కైవల్యనాథునికి కైంకర్య పూజలు
- ముకుళిత కరములతో ప్రణవనాథం
- ముక్తిప్రదాత ప్రణమామ్యహం
- భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి
- కిటకిటలాడిన నీలకంఠుడి కొలువులు

సాక్షి, నెట్‌వర్క్: కైలాశాధిపతి, నీలకంఠుడు, ఓంకారుడు, ప్రణవుడు, గరళకంఠుడు, సర్వేశ్వరుడి సకల నామరూపధారుడు పరమేశ్వరుడు కొలువైన క్షేత్రాలు శనివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఓం నమః శివాయః హరహర మహాదేవా.. శంభోశంకర.. హరహర శంకర. శివశివ శంకర.. నామస్మరణతో మార్మోగాయి. పరమశివుడికి ప్రీతికరమైన మహాశివరాత్రి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆది దంపతులు కొలువైన శైవక్షేత్రాల్లో వేకువజాము నుంచే శ్రీమహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, అర్ధరాత్రి లింగోద్భవాభిషేకం, విశేష పూజలు చేశారు. క్షేత్రాల్లో దీపాలు వెలగించి ఆరాదించారు. ప్రణవుడికి ప్రణమిల్లి ప్రార్థించారు. ముక్తిప్రదాతను ముకుళిత కరములతో ప్రణవనాథం చేస్తూ ప్రణమామ్యహం అంటూ దర్శించుకున్నారు. ఉమామహేశ్వరుల నిలయాలు వేకువజాము నుంచి కిటకిటలాడాయి. త్రినేత్రుడిని దర్శించుకునేందుకు బారులు తీరారు. ముక్కంటి విశేషాలంకారంలో భక్తులకు నేత్రపర్వంగా దర్శనమిచ్చారు. ఆలయాల్లో ధర్మకర్తల మండళ్లు, కార్యనిర్వహణాధికారులు స్వామివారి దర్శనం చేసుకునేలా తగిన ఏర్పాట్లు చేశారు. స్వామివారిని భక్తులు లఘు దర్శనం చేసుకుని శివపార్వతుల క్షేత్రాల్లో జాగరణ చేశారు.



నెల్లూరు మూలపేట ఆలయంలో శోభ



ఇందుకూరుపేట: మైపాడు తీరంలోని జ్యోతిర్లింగాలు కొలువైన క్షేత్రంలో శివలింగానికి భక్తుల అభిషేకాలు

➡ ఇందుకూరుపేట మండలంలోని మైపాడు తీరంలో కొలువైన ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకున్నారు. భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో స్వామివారికి విశేష పూజలు జరిగాయి. ఆలయ ఆవరణలో ఉన్న మహా శివలింగానికి భక్తులు విశేష అభిషేకాలు జరిపారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన విడవలూరు మండలంలోని రామతీర్థంలో ఉన్న కామాక్షి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు విశేషంగా తరలివచ్చారు. తీరంలో సైకత శివలింగాలను ఏర్పాటు చేసుకుని పూజలు జరిపారు. కొడవలూరు మండలంలోని గండవరంలో కొలువైన గంగా పార్వతీ సమేత ఉదయకశేశ్వర స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగించి పూజలు జరిపారు. తోటపల్లిగూడూరు మండలం కాటేపల్లి శివాలయానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు పోటెత్తారు. మహిళలు ఆలయంలో పిండి దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

➡ నెల్లూరు మూలాపేట భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వామి ఆలయానికి వేకువ జాము నుంచే భక్తులు పోటెత్తారు. ఉదయం విశేషాభిషేకాలు, పూజలు, గిన్నె భిక్ష అలంకారం నిర్వహించారు. రాత్రి 10 గంటలకు లింగోద్భవాభిషేకం, అర్ధరాత్రి ఒంటి గంటకు నంది సేవ అలంకారోత్సవం నిర్వహించారు. కలెక్టర్ చక్రధర్‌బాబు కుటుంబ సమేతంగా మూలస్థానేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

➡ సీతారామపురం మండలంలోని సిద్ధేశ్వరంలో మహాశివరాత్రి సందర్భంగా శివుడికి, ఇష్టకామేశ్వరి అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నెల్లూరు - ప్రకాశం సరిహద్దులోని భైరవకోనకు భక్తులు పోటెత్తారు. భైరవకోనలో ఒకే రాతిలో మలిచిన అష్టదేవాలయాల శ్రీముఖ దుర్గ బర్గులేశ్వరునికి పూజలు నిర్వహించారు. సిద్ధేశ్వరం, భైరవకోన క్షేత్రాల్లో నెల్లూరు మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఆయన సతీమణి మణిమంజరి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతసాగరం మండలంలోని సోమశిలలో కొలువైన సోమేశ్వరస్వామి ఆలయం, చేజర్ల మండలం కోటితీర్థం క్షేత్రంలోని కోటేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు చేశారు. సంగంలోని సంగమేశ్వరాలయం, ఆత్మకూరులోని కాశీనాయన ఆశ్రమాల్లో వైభవంగా పూజలు నిర్వహించారు.



రాజరాజేశ్వరి ఆలయంలో ఆదిదంపతుల కల్యాణం



పడమటినాయుడుపల్లిలో శివలింగాలకు అభిషేకాలు

సిద్ధేశ్వరస్వామికి మంత్రి కాకాణి పట్టువస్త్రాల సమర్పణ

ముత్తుకూరు: కృష్ణపట్నంలో కొలువైన కామాక్షి సమేత సిద్ధేశ్వరాలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి శివపార్వతులకు మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించి పూజలు చేశారు. ఆలయ ఈఓ జనార్దన్‌రెడ్డి, పాలకమండలి సభ్యులు, అర్చకులు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి మాట్లాడుతూ మహాదేవుడి ఆశీస్సులతో రాష్ట్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సర్వతోముఖాభివృద్ధి సాధించాలని పరమేశ్వరుడికి పూజలు చేసినట్లు చెప్పారు. పార్టీ కన్వీనర్ మెట్ట విష్ణువర్ధనరెడ్డి, ఉపసర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు, ఆలయ చైర్మన్ పెదపాళెం సుబ్బయ్య పాల్గొన్నారు.





సీతారామపురం: భైరవకోనలో పూజలు చేస్తున్న మేకపాటి రాజమోహన్‌రెడ్డి దంపతులు

నాటి నేరాలే.. నేటి కేసులు

నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రాజకీయ పబ్బం గడుపుకొనేందుకు కొత్త డ్రామాకు తెరలేపాడు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేగా ఉన్నంత కాలం తన అనుచరగణంతో అరాచకాలకు పాల్పడ్డాడు. లెక్కకు మించి నేరాలు చేశాడు. అతనిపై కేసులు పెట్టేందుకు బాధితులు సాహసం చేయలేకపోయారు. పోలీసులకు సాక్ష్యం చెప్పేందుకు ధైర్యం చేయలేకపోయారు. నేరుగా ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఆ కమిషన్ ఆదేశాలతో పోలీసులు కేసులు నమోదు చేస్తే ప్రభుత్వం కక్ష సాధిస్తుందని ఆగమాగం చేయడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

- దళిత, ముస్లిం నేతలపై విచక్షణారహితంగా దాడులు
- 11 మందితో కలిసి కిడ్నాప్ చేసి హత్యాయత్నం
- ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆదేశాలతో అరెస్ట్‌లు మరూ
- నిందితులను అరెస్ట్ చేస్తే రాజకీయ ఆగమాగం

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: నేరాలు చేసింది ఆయన. నెపం ప్రభుత్వంపై నెట్టేందుకు రాజకీయ రంగు పులుముతూ ఆగమాగం చేస్తున్నాడు. ఎమ్మెల్యేననే అధికారంతో తన మందీమార్బలాన్ని అడ్డం పెట్టుకుని మదమెక్కిన మత్తగజంలా అరాచకాలు సృష్టించానని ఇటీవల పచ్చమీడియాలో ఒప్పుకున్నాడు. కోటంరెడ్డి అప్పటి నేరాలపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆదేశాల మేరకు కేసులు నమోదు కావడంతో ప్రభుత్వ పెద్దలు తనపై కక్ష సాధిస్తున్నారంటూ తాను నంగనాచినంటూ రాజకీయంగా లబ్ధిపొందాలని ప్రయత్నిస్తున్నాడు. నేరం చేసిన వాడు ఎవరైనా చట్టానికి అతీతులు కారు. గత రెండు రోజులుగా జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి కూడా నిందితుడే అని పోలీసుల విచారణలో నిగ్గు తేల్చారు. దీంతో తనను అరెస్ట్ చేయడం ఖాయమని తెలిసి ముందుగానే.. అస్కార్ అవార్డు గ్రహీతల నటనకు మించి నంగి రాజకీయాలు చేస్తున్నాడు. టీడీపీకి చెందిన దళితనేతపై హత్యాయత్నం కేసులో నిందితుల అరెస్ట్‌ను కూడా రాజకీయంగా వాడుకోవడంపై దళిత సంఘాలు భగ్గుమంటున్నాయి.

అసలేం ఏం జరిగింది..

గతేడాది అక్టోబర్ 17న టీడీపీకి చెందిన ముస్లిం నేత అల్లాభక్షు నెల్లూరురూరల్ ఎమ్మెల్యేపై సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు పెట్టారంటూ అయన అనుచరులు ద్వారా దాడి చేయించారు. ఆ సమయంలో అతనికి అండగా ఉన్నాడన్న కారణంతో అదే పార్టీకి చెందిన దళిత నేత మాతంగి కృష్ణను టార్గెట్ చేసి అక్టోబర్ 18వ తేదీన కోటంరెడ్డి సోదరుల ప్రోత్సాహంతో దాదాపు 11 మంది ఆయన అనుచరులు దళిత నేతను కారులో ఎక్కించుకుని విచక్షణారహితంగా దాడి చేశారు ముందురోజే అతని బైక్‌ను తగులబెట్టారు. ఆయా ఘటనలపై అప్పట్లో హత్యాయత్నం, అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో ఎమ్మెల్యే పాత్ర ఉందని తెలియడంతో పోలీసులు సమగ్ర విచారణ చేపట్టారు. ఈ లోపు నిందితులపై చర్యలు చేపట్టలేదని దళితనేత మాతంగి కృష్ణ ఎస్సీ,ఎస్టీ కమిషన్‌ను కలిసి ఫిర్యాదు చేయడంతో వారి ఆదేశాల మేరకు పోలీసులు చర్యలు వేగవంతం చేశారు. అందులో భాగంగానే ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించేలా చేశారు. మిగిలిన నిందితులను కూడా అరెస్ట్ చేసే అవకాశం ఉంది.

ముస్లింల గొంతునొక్కుతూ..

నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల గొంతుకనై ప్రశ్నిస్తానంటూ చెప్పుకునే ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి రెండు రోజుల క్రితం ముస్లింలకు అన్యాయం జరిగిందంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ముస్లింలపై తన అనుచరులతో దాడులు చేయించినప్పుడు వారు గుర్తుకు రాలేదా అని మండిపడుతున్నారు. టీడీపీకి చెందిన అల్లాభక్షుపై దాడికి ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఇద్దరు జర్నలిస్టులు, పలువురు నేతలపై దాడులు చేయించిన ఘటనలు ఉన్నాయి.

ఇదేనా దళితుల ప్రేమ

దళితులంటే తనకు ఎంతో ప్రేమ ఉందని సమావేశాల్లో ఊదరగొడుతున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి దళిత నేతపై పాశవికంగా దాడులు చేయించడమేనా దళిత ప్రేమంటే? అంటూ నగరంలోని దళితులు ప్రశ్నిస్తున్నారు. అధికార మద మెక్కి చేసిన అన్యాయాలు, అక్రమాలను ప్రశ్నిస్తే వారిని టార్గెట్ చేసి దాడులు చేయించాడు. రౌడీ మూకలను ప్రోత్సహించి దాడులు చేయించేవాడు. ఏకంగా టీడీపీకి చెందిన విద్యార్థి నేతపై కూడా హత్యాయత్నం చేయించాడు. ఈ రౌడీ రాజకీయాన్ని సింహపురికి పరిచయం చేసిన ఎమ్మెల్యే దళితనేతపై దాడి కేసులో నిందితులను అరెస్ట్ చేస్తే అదేదో రాజకీయ కుట్ర అంటూ మీడియా ముందుకు రావడంపై ప్రజలు మండి పడుతున్నారు. ప్రధానంగా దళితలపై కపట ప్రేమ నటించే దానికి ఈ ఘటనే ఉదాహరణ అంటూ విమర్శిస్తున్నారు.

వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో దర్గా నిర్వహణ

- హాఫీజ్‌పాషాపై విచారణకు కమిటీ ఏర్పాటు
- బోర్డు అధికారుల వెల్లడి

అనుమసముద్రంపేట: ఏఎస్‌పేటలోని హజరత్ ఖాజా నాయబ్ రసూల్, దొరసానమ్మ దర్గాను వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహిస్తామని వక్ఫ్ బోర్డు రాష్ట్ర అసిస్టెంట్ సీఈఓ నూరుల్లా తెలిపారు. అధికారులు, రాష్ట్ర, జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యులు శనివారం దర్గాను సందర్శించారు. కొన్నిరోజులుగా హాఫీజ్‌పాషాపై వస్తున్న ఆరోపణలపై స్పందించిన వక్ఫ్ బోర్డు ఆయన్ను పదిరోజులపాటు పీఠాధిపతి పదవి నుంచి తొలగిస్తున్నట్లు కుటుంబసభ్యులకు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విచారణ కమిటీని నియమించామన్నారు. దర్గా సిబ్బంది, హాఫీజ్‌పాషా కుటుంబసభ్యులు విచారణకు సహకరించాలని ఆయన తెలిపారు. సిబ్బంది యథావిధిగా తమ విధులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం దర్గా గదులు, సామగ్రి తదితర వివరాలను సేకరించారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్‌బోర్డు ఇన్స్‌పెక్టర్ అహ్మద్ బాష, ఈఓ మహ్మద్ హుస్సేన్, వక్ఫ్‌బోర్డు వైస్ చైర్మన్ షేక్ షౌకాత్ అలీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఈఓ నూరుల్లా

వెండి గంగాళం బహూకరణ

బుచ్చిరెడ్డిపాళెం: మండలంలోని జొన్నవాడలో కొలువైన మల్లికార్జునస్వామి సమేత కామాక్షితాయి ఆలయానికి దాతలు శనివారం వెండి గంగాళం, అమ్మవారికి బంగారు బొట్టును బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ నెల్లూరుకు చెందిన ఏటుకూరు జ్ఞాన మల్లేశ్వరశర్మ–పద్మజ దంపతులు అమ్మవారి అభిషేకానికి 1.559 కేజీల బరువైన వెండి గంగాళంతోపాటు 1.860 గ్రాముల బంగారు బొట్టును అమ్మవారికి అందజేశారని చెప్పారు. ఈ సందర్భంగా దాతలను సత్కరించారు. కార్యక్రమంలో ఈఓ వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.



వెండి గంగాళాన్ని అందజేస్తున్న దాతలు

నిష్పక్షపాతంగా విచారణ

- పక్కా సాక్ష్యాధారాలతో ముగ్గురి అరెస్ట్
- కేసులో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పేరు కూడా..
- నగర డీఎస్పీ డి. శ్రీనివాసులరెడ్డి

నెల్లూరు (క్రైమ్): టీడీపీ నాయకుడు మాతంగి వెంకటకృష్ణపై హత్యాయత్నం కేసును నిష్పక్షపాతంగా విచారణ చేస్తున్నాం. పక్కా సాక్షాధారాలతో ఇప్పటికే ముగ్గురిని అరెస్ట్ చేశామని, మరి కొందరిని అరెస్ట్ చేయాల్సి ఉందని నగర డీఎస్పీ డి. శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. శనివారం ఆయన తన చాంబర్‌లో వేదాయపాళెం ఇన్‌స్పెక్టర్ కె. నరసింహారావుతో కలిసి కేసు పూర్వాపరాలను వెల్లడించారు. గతేడాది అక్టోబర్ 17వ తేదీ రాత్రి బీవీనగర్‌లో టీడీపీ నాయకుడు అల్లాభక్షుపై కొందరు దాడి చేసేందుకు యత్నించారు. దీంతో ఆయన మాతంగి వెంకటకృష్ణకు ఫోన్ చేశాడు. వెంకటకృష్ణ బీవీనగర్‌కు చేరుకుని తన స్కూటీని పార్క్ చేసి అల్లాభక్షు కారులో వెళుతుండగా దుండగులు దాడికి యత్నించారు. వీలుకాకపోవడంతో కారు అద్దాలను ధ్వంసం చేశారు. వెంకటకృష్ణకు చెందిన స్కూటీని దుండగులు అక్కడి నుంచి తీసుకెళ్లి తగులబెట్టారు. 18వ తేదీ ఉదయం వెంకటకృష్ణ తన కుమారుడిని వేదాయపాళెంలోని ఓ కళాశాలలో వదిలి పెట్టి ఇంటికి వెళుతుండగా జ్యోతినగర్ బాలమ్మ టీస్టాల్ వద్ద చెక్కా సునీల్, మురారీ, పురుషోత్తం, హజరత్‌నాయుడు, తాటి వెంకటేశ్వర్లు, కుమార్, జావీద్, మరి కొందరు అడ్డుకున్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని విమర్శిస్తావా? అల్లాభక్షుకు సపోర్ట్ చేస్తావా అంటూ దాడి చేశారు. అనంతరం అతన్ని కారులో ఎక్కించుకుని జీవీఆర్‌ఆర్ కళాశాల వద్దకు తీసుకెళ్లారు. పార్టీ మారమని ఒత్తిడి తెచ్చారు. అతను నిరాకరించడంతో కులం పేరుతో దూషించి దాడి చేశారు. కత్తులతో హత్యాయత్నం చేయబోగా కొంతమంది అతనిని రక్షించి అక్కడి నుంచి పంపివేశారు. ఈ మేరకు బాధితుడు అదే రోజు వేదాయపాళెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు నిందితులపై ఎస్సీ, ఎస్టీ యాక్ట్‌తో పాటు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అప్పట్లో సాక్ష్యం చెప్పేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఇటీవల కొందరు సాక్ష్యం చెప్పడంతో కేసు దర్యాప్తును వేగవంతం చేశారు. దర్యాప్తులో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆయన పీఏ పి. ప్రభాకర్, మన్నేపల్లి రఘు, రౌడీషీటర్ కమతం అశోక్ పేర్లు వెలుగులోకి రావడంతో వారిని సైతం పోలీసులు నిందితులుగా చేర్చారు. సాక్ష్యాధారాలు రుజువు కావడంతో ఈ కేసులో శుక్రవారం రాత్రి తాటి వెంకటేశ్వర్లు, షేక్ సలీమ్ జావీద్, మన్నేపల్లి రఘును అరెస్ట్ చేసి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచామన్నారు. న్యాయమూర్తి వారికి రిమాండ్ విధించడంతో జిల్లా కేంద్ర కారాగారానికి తరలించామన్నారు. ఈ కేసులో మరికొందరని అరెస్ట్ చేయాల్సి ఉందన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరెడ్డి

రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి పేరు

ఈ కేసులోని నిందితుల్లో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేరు కూడా ఉందని డీఎస్పీ చెప్పారు. కేసు విచారణలో ఆయన ప్రమేయం ఉన్నట్లు తెలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కేసు దర్యాప్తు నిష్పక్షపాతంగా చేస్తున్నామని ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిని అరెస్ట్ చేస్తామని డీఎస్పీ చెప్పారు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

LOSS OF PASSPORT

I, **PATAN GILANI BHASHA** S/o: PATAN MAHABUB BASHA residing at B-Block, Vengalrao Nagar, Nellore-524004, SPSR Nellore, Dt, AP,. I have lost my original **EC-No: X0525777/2015** (passport bearing No: **F9413911**), while I was travelling at Dhanalakshmipuram center. If anyone found please inform at the above address.

COMMERCIAL COMPLEX for SALE / FRANCHISE

For **Hospitals, Clinics, Doctors, Diagnostic Centers, Shopping Malls, Offices etc.,**
Dr. P.L.Rao Street - Pogathota Nellore City - A.P.
Each Floor : **4,500 SFT, 27,000 SFT - Total Parking Available**
98660 02057
99481 77703

EDUCATION

DIRECT FINAL YEAR

■Last Chance:10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA.Regular/lateral entry.9381287629 [T-4004]

HOME TUTIONS

■**1to X ఇంటర్, EAMCET, JEE Mains IIT** & NEET లకు మీ ఇంటివద్దె/మా వద్ద సీనియర్లచే 100% ర్యాంకు గ్యారంటీ శిక్షణ. శ్రీ చరణ్ IIT & NEET అకాడమీ. 99635 18004 [NA-21751]

TRAINING

■**PRAISE THE LORD:** పేద అమ్మాయిలకు HYD-కూకట్‌పల్లిలో ఫ్రీ-వసతితో HR+ మీడియా+ డిజి॥మా॥+ అకౌంట్స్+కంప్యూటర్‌లో 120రోజుల ట్రైనింగ్, తర్వాత వర్క్‌ఫ్రమ్ హోమ్ ఆదాయం, డిగ్రీ+ స్మార్ట్ ఫోన్ మస్ట్. ఫోన్: 9182242932 [HA-2415]

■గవర్నమెంట్ పథకం **DDU, GKY** ద్వారా ఉచితంగా Computers,Tally,టైలరింగ్‌మరియు బ్యూటీషియన్ కోర్సుల నందు శిక్షణ ఉచ్చి ఉపాధి(Job) ఇవ్వబడును. Central Govt సర్టిఫికేట్ ఇవ్వబడును. ఉచిత హాస్టల్ (Food and Accomadation), వసతి కలదు. ఈ అవకాశం మహిళలకు మాత్రమే.నెల్లూరు. వివరములకు సంప్రదించండి: 8885687777 [NA-11371]

REAL ESTATE

■మనుబోలు **MRO** ఆఫీసు దగ్గరలో హైవేకి 100 మీటర్స్ దూరంలో 100 అంకణముల రెసిడెన్షియల్ Open Plot కలదు. Price : 35,00,000/- సంప్రదించండి: 99499 21853, 63037 24464. [NA-785402]

■జన చైతన్య, పార్థసారథి,అపోలో,ఆదిత్య, ఎం.జి బ్రదర్స్, సహజ సింధు, ధనలక్ష్మీపురం, కాకుపల్లి, మాదరాజు గూడూరు, బ్రహ్మదేవి ఏరియాలలో లే అవుట్‌లలోప్లాట్లుఅమ్మదలచిన. 94946 47066 [NA-21741]

■స్పాట్ క్యాష్‌తో కనుపర్తిపాడులోని శ్రీగిరి, రాజ్యలక్ష్మీ, వెంకటరమణ, వసుధ, ఆర్.కె, విజయలక్ష్మీ, కావేరి, సిరి లేఅవుట్లలోని ప్లాట్‌లు కొనబడును, అమ్మబడును. 98494 89529. [NA-10465]

■శ్రీనివాసకన్సల్‌టెన్సీ:మహవీర్, క్రిష్ణవేణి, త్రివేణి, ప్రశాంతి,వసుధ, RK, MK, హనుమగిరి, విజయలక్ష్మీ,పార్థ,జనచైతన్య,అపోలో,ఆదిత్య,ద్వారకామయిలలో ప్లాట్లు కొనబడును. సంప్ర: 90004 34754. [NA-21736]

■నెల్లూరు, మాగుంటలేఅవుట్, కింగ్స్‌కోర్ట్, రామలింగాపురం, శ్రీహరినగర్, సరస్వతినగర్, ఇస్కాన్ సిటీ, లెక్చరర్స్‌కాలనీ ఏరియాలలో కమర్షియల్ మరియు ఇళ్ల ప్లాట్లు, నగరంలో పెద్ద ప్రాపర్టీలు కొన, అమ్మదలచినవారు సంప్ర: 8989141489. [NA-10433]

BUILDING FOR SALE

■**10000 SFT Commercial Building for Sale. Contact ✆ 8121738055** [G-1160]

■నెల్లూరు బాలాజీనగర్ 14వ క్రాస్‌రోడ్డులో 20అం॥ల స్థలంలో ఉన్న బిల్డింగ్ అమ్మబడును. సంప్రదించండి: 94406 30737, 95022 43419. [N-1226108]

FLAT FOR SALE

■**Newly constructed 2BHK Flats for sale in iskon city Nellore. Ready to occupy. Mob: 8142961601** [WB-54559]

■నెల్లూరు, వేదాయపాళెం, తిక్కవరపు లే అవుట్ Near LLF స్కూల్ Sai Sloka అపార్ట్‌మెంట్ నందు 3బెడ్ రూమ్ (1500sft) కల్గిన ప్రీమియం ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు.వివరములకు సంప్రదించండి: 99050 50557. [NA-21724]

■నెల్లూరు **RTO** ఆఫీస్ రోడ్డులోని **Hinduja** Residency నందు ఆధునిక హంగులతో అనుకూలమైన ధరలలో East/West Facing 1050/1070 Sft అడుగుల నిర్మాణం కలిగి తక్షణమే గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్న 2BHK ఫ్లాట్స్ అమ్మబడును. 6301430789,9986008989 [NA-21747]

■నెల్లూరు పొదలకూరురోడ్డు నిప్పో సెంటర్ లోని సాయిబాబాగుడి ఎదురు స్ట్రీట్‌లో Pride Constructions వారు నిర్మిస్తున్న Pride Avenue అపార్ట్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ జరుగుతుంది.3BHK,2BHK FlatsSales కు గలవు.మార్చి2023కుOpeningఇవ్వబడును. వివరములకు సంప్రదించండి: 94402 76429, 72076 10944. [NA-21689]

HOUSE FOR SALE

■శాలిపేట నందు 9 సెంట్లలో గల.. మంచి ఆదాయం వచ్చే ఇల్లు అమ్మబడును. ఫోన్ : 8500389979, 9951142197 [HA-9543]

■ నెల్లూరు, రంగనాయకులపేటలో 27 మరియు 44 అంకణముల ఉత్తర ఫేసింగ్ 2 ఇండ్లు అమ్మబడును. వివరములకు సంప్రదించండి: 96409 15599, 98496 48666. [N-1226110]

■మైపాడురోడ్డు,DGPకళ్యాణమండపందగ్గర ఈస్ట్ ఫేస్, 2బెడ్‌రూమ్ న్యూహౌసెస్ అమ్మబడును. కోవూరులో 2బెడ్‌రూమ్ న్యూహౌస్(ఈస్ట్ ఫేస్) 50లక్షలకే అమ్మబడును. సంప్ర: 99088 79397. [NA-21743]

■నరుకూరు సెంటర్‌కు అతి దగ్గరలో కౌస్తుభం ఎస్టేట్ గోల్డ్ (గేటెడ్ కమ్యూనిటీ) నందు అన్ని వసతులు గల తూర్పు, పడమర ఇళ్ళు అమ్మబడును. సంప్ర: 98483 35441, 94933 55114. [NA-5332]

■TP గూడూరు మండలం, పొట్లపూడి గ్రామంలో బస్‌స్టాప్‌ప్రక్కన, చిట్టిపోయిన చిన్నమ్మ మిద్దె ఇల్లు అమ్మబడును. (30అం॥ స్థలంలో 12అం॥ ఇల్లు). సంప్రదించండి: 9676955050, 9701213022. [NA-5085]

LOSS OF PASSPORT

I, **MUDI VASUDEVA REDDY** S/o: MUDI NARASA REDDY, Residing at Peddachenukuru, Nellore Rural, Nellore-524002, SPSR NELLORE, Dt, AP. I have lost my passport bearing no: **W8158919** while I was travelling from my residence to my fish culture lands at Indukurupeta village on **05-02-2023.** If anyone found please inform at the above address.

PLOT FOR SALE

■పొట్టేపాలెం దగ్గరల్లో అం॥ 32వేలకే DTCP ప్లాట్లు, దొడ్లవైరీ దగ్గర 25,27,అం॥ DTCP ప్లాట్లు అం॥ 36వేలు మాత్రమే. NTRనగర్ దగ్గర్లో ప్లాట్లు కలవు. త్వరపడండి.సంప్ర: 90145 48485. [NA-21728]

■గొప్ప తగ్గింపు ఆఫర్. కాకుపల్లిలో నుడా Plot (20 Ank.)16లక్షలు మాత్రమే. త్వరగా బుకింగ్ చేసుకోండి. సంప్రదించండి: 99492 11140. [NA-10464]

■బుచ్చిరెడ్డిపాళెం నుడా పరిధిలో లే అవుట్ ప్లాట్స్ 20 అంకణముల ప్లాట్స్ 6,00,000 అమ్మబడును. వివరములకు సంప్రదించండి: 63006 92596. [N-1226114]

■నెల్లూరు, ధనలక్ష్మీపురంలో కార్నర్ ప్లాటు అమ్మబడును. నారాయణ అకాడమిరోడ్, నో బ్రోకర్స్. సంప్రదించండి: 88976 92463. [NA-10468]

■కాకుపల్లి, పామ్ కోస్ట్‌లో ప్లాట్ నెం-77, సింధూ తపోవన్‌లో ప్లాట్ నెం-4, యం.జి బ్రదర్స్ ప్లాట్‌నెం-249, యం.కె. లేవుట్‌లో ప్లాట్ నెం-19, గుండ్లపాలెం రోడ్డుకి 2 ప్లాట్‌లు. 98664 10052. [N-1159045]

■కోవూరులో కమర్షియల్ బిట్ సుమారు 72 అం॥ల హైవే బిట్ రెండు వైపులా రైట్స్. అంకణము రేట్ 1లక్ష85వేలు కావలసినవారు ఈ నెంబరుకు సంప్ర: 94407 11011. (నో బ్రోకర్స్). [NA-21688]

■పోతిరెడ్డిపాళెం వారధిసెంటర్ సమీపంలో NUDA లే అవుట్ నందు 25అం॥లు ప్లాట్లు అమ్మబడును. వివరములకు సంప్రదించండి: 99088 79397. [NA-21650]

■బుచ్చిదగ్గర బాంబే మెయిన్‌రోడ్‌లో భవిష్య నిధి లే అవుట్ నందు తూర్పు ఫేసింగ్ కల్గిన 36అం॥ల ప్లాట్లు అమ్మకమునకు కలవు. వివరములకు సంప్రదించండి: 99088 79397. [NA-21661]

■పోతిరెడ్డిపాళెం వారధిసెంటర్ సమీపంలో నూతన NUDA లే అవుట్ నందు 25అం॥ల ఈస్ట్, వెస్ట్ ప్లాట్లు సేల్స్‌కు కలవు. వివరములకు సంప్రదించండి: 78938 16550 [NA-21735]

■మూలాపేట దగ్గర గల శివగిరికాలనీ నందు తూర్పు ఫేసింగ్ కల్గిన 31అం॥ల స్థలం అమ్మబడును.1అంకణం 250000/- వివరములకు సంప్రదించండి: 80995 80581. [NA-21722]

■నెల్లూరు టౌన్‌కి దగ్గరలో ధనలక్ష్మీపురం ముత్తుకూరు రోడ్డు జెన్కో హౌసెస్ మధ్య అం॥ కేవలం 50వేలు- 80వేలు వరకు నుడా అప్రూవల్, బ్యాంక్ లోన్ సౌకర్యం స్పాట్ రిజిస్ట్రేషన్. 7661963007. [NA-21729]

■నెల్లూరు టౌన్ కార్పొరేషన్ పరిధి నారాయణరెడ్డి పేటలో NUDA అప్రూవ్ గల శ్రీసాయి బృందావనం గార్డెన్స్ లే అవుట్ నందు 20, 25 అం॥ల ప్లాట్లు అమ్మకమునకు కలవు. 83096 73242. [NA-21692]

■నెల్లూరు, ఉస్మాన్‌సాహెబ్‌పేట, కోదండరామపురం,మహాలక్ష్మీగుడి వీధిలో 20అం॥లు ఖాళీ స్థలం అమ్మబడును. హరనాథపురంలో ఇండ్ల ప్లాట్లు అమ్మబడును. సంప్ర : 76710 64006. [NA-21727]

■బుచ్చిలో శ్రీనివాస గార్డెన్స్ నందు Ready గా ఇల్లు కట్టుకోవడానికి 25 అం. గల ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్లు అమ్మబడును. వాటర్ ట్యాంక్, స్ట్రీట్ లైట్స్, Tap కనెక్షన్ కలదు. **9848580209.** [T-449]

■ హైదరాబాద్, ఇబ్రహీంపట్నం-జనహర్ష డ్రీమ్ సిటీ- 1 & 2లోని ప్లాట్లు అమ్మబడును. మరియు కొనబడును. సంప్ర: 9247266234, 8886972345 [H-793508]

■సూళ్ళూరుపేట నేషనల్ హైవే-5 ఆనుకొని Opp. తారకరామ Textile Park ఎంట్రన్స్‌కు చేయవలో సత్యంజీ నగర్ అప్రూవ్ లే అవుట్ నందు 50 అం॥ కమర్షియల్ ప్లాటు (Car Home ప్రక్కన) అమ్మకానికి కలదు. సంప్ర.9884632183,7358703743. [NA-5343]

■నెల్లూరు నారాయణ ఇంజినీరింగ్ కాలేజి NH5 దగ్గరగా DTCPనుడా అప్రూవ్ ప్లాట్లు కలవు. మరియుV.P.Rకళ్యాణమండపందగ్గరగా,ఈనాడు ఆఫీస్ దగ్గరగా ప్లాట్లు కలవు. అం॥ 50, 25,33. సంప్రదించండి: K.V.R, సెల్: 95734 75039 [N-1226109]

■నెల్లూరు, నవాబుపేట, బైపాస్‌రోడ్డు ప్రక్కన వెంగమాంబ లే అవుట్‌లో పడమర ఫేస్ గల 20 అం॥ల ప్లాటు అమ్మబడును. కొలతలు 30×48, 30 అడుగుల లేఅవుట్ రోడ్. అం॥ రూ.1లక్ష 45వేలు. సంప్ర:70758 93138. [NA-10467]

■వనంతోపు సెంటర్, మినిబైపాస్ నుండి కొండాయపాళెం మీదుగా గొలగముడికి వెళ్లె మెయిన్ రోడ్‌కి స్టీల్ ఫ్యాక్టరీ సెంటర్లో ఉన్న శివాలయం ఎదురుగా తారురోడ్ ఫేసింగ్ వెస్ట్ ఫేస్ 66అం॥లు కమర్షియల్ ప్లాట్ అమ్మబడును. సంప్రదించండి: 8309894337. [N-1159049]

■నెల్లూరు బిట్ 2 నవలాకుల గార్డెన్స్‌లో కోడూరుపాడు బైపాస్‌కు అనుకోని క్లియర్ టైటిల్స్ కల్గిన 90×48 కొలతలతో హాస్పిటల్స్, గోడౌన్స్, అపార్ట్‌మెంట్స్‌లకు అనువైన రెండు 60 అంకణాలు ప్లాట్స్ తూర్పు మరియు పడమర అమ్మకమునకు కలవు. వివరాలకై సంప్రదించగలరు. 83092 05770, 97017 00262. [NA-1489]

TO-LET

■ **Shed for Rent** 8500 Sft Site 3000 Sft Shed, 100 HP Power (APIIC Kakuturu, Industrial Area). Contact : 9246435789. [C-781371]

■బుజబుజనెల్లూరు దగ్గర ఆఫీసు, గోడౌన్ మరియు వాచ్‌మెన్ రూముతో కలిపి బాడుగకు ఇవ్వబడును. వివరములకు సంప్రదించండి: 90105 59955. [NA-10469]

■నెల్లూరు రామలింగాపురంలో చైతన్య కాలేజి దగ్గర సింగిల్ పోర్షన్ ఇల్లు బాడుగకు కలదు. సంప్రదించండి: 7671000100, 7672000200. [NA-1159043]

■దసం రామకృష్ణారెడ్డి లేఅవుట్ (10జన్‌పథ్) సాక్షి పేపర్ ఆఫీస్ దగ్గర, మెయిన్ బైపాస్ ప్రక్కన స్థలంలో మీకు కావలసిన విధంగా గోడౌన్ నిర్మించి ఇస్తాము. సెల్: 83098 94337. [N-1159050]

■దర్గామిట్ట యం.జి.మాల్ దగ్గర ఒక్కొక్క రూమ్ 600Sft గల 2 రూమ్స్ మొత్తంగాని, విడివిడిగాని ఆఫీసులకు / గోడౌన్స్‌లకు బాడుగకు కలదు. పార్కింగ్ కలదు. సంప్రదించండి:81065 84618. [NA-21742]

■నెల్లూరు, జేమ్స్‌గార్డెన్, వెంకటరామాపురంలో KBRహైట్స్‌నందు2వఫ్లోర్,2400Sqft బ్యాంకు, ఆఫీస్, హాస్పిటల్స్‌కు అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి:9848651885, 9949617550. [NA-5372]

■నెల్లూరు, పొదలకూరు రోడ్, పోలీస్ కాలనీ ఎదురు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు దగ్గర 2 మరియు 1 బెడ్‌రూమ్ (1వ ఫ్లోర్) అన్ని వసతులు గల ఇళ్ళు బాడుగకు కలవు. 9985848691, 9849733312. [NA-2409]

CHANGE OF NAME

I, **MAGHAM KAMESWARI** (Old Name) Resident of 201, 2nd Floor, Sai Apartments, Children's Park, Nellore-524002, SPSR NELLORE Dt, AP. Here by declare that I have changed my name as **MAGHAM KAMAKSHI** (New Name) W/o: MAGHAM GAUTHAM.

■తూర్పుఫేస్ 2బెడ్‌రూమ్స్, 1స్టడీ రూమ్ ఇండిపెండెంట్ గ్రౌండ్ ఫ్లోర్, కారుపార్కింగ్ ఇల్లు. జీతం: 15000/-. మెడికల్ కాలేజి ఎదురుగా, దర్గామిట్ట, నెల్లూరు. సంప్ర: 96181 15733. [NA-21721]

■ 2BHK గ్రౌండ్ ఫ్లోర్, ఇండివిజువల్ పోర్షన్, **E/F** అద్దెకు కలదు. సప్తగిరి కాలని, OPP: ఎలైట్ వాక్ ఇన్ వైన్ షాప్ బైపాస్ రోడ్, నెల్లూరు. సంప్ర: **9441029241.** [C-781399]

■ వేదాయపాలెంసెంటర్, మెయిన్ రోడ్, ఈస్ట్ ఫేసింగ్, **2 BHK** హౌస్, కోచింగ్ సెంటర్/ఆఫీస్/గోడౌన్ షాప్స్ (1/2) అద్దెకు ఇవ్వబడును ఫోన్: 8500129223. [WB-52592]

■గొలగమూడి రోడ్డు హైవే ప్రక్కన మార్స్ సన్‌షైన్ అపార్ట్‌మెంట్ 2వ ఫ్లోర్ బి-బ్లాక్‌లో 4BHKఫ్లాట్-4కాట్స్,బెడ్స్,ఎసి,రెండుహాల్స్‌లో సోఫాసెట్స్,4గీజర్స్ ఫుల్‌ఫర్నిష్‌డ్‌తో బాడుగకు కలదు.సంప్ర:9490623333, 9490673333. [NA-570]

■ డా॥ఎస్.శ్రీనివాసులు రెడ్డి, ఇందిరామనార్ అపార్ట్‌మెంట్, 3వ ఫ్లోర్, 3BHK ఫ్లాట్ (2400 Sqft) టెక్కె మిట్ట, ఇండేన్ గ్యాస్ లేన్, OPP: కస్తూరి దేవి విద్యాలయం, నెల్లూరు. డాక్టర్స్ మరియు ఎంప్లాయిస్‌కు మాత్రమే అద్దెకు ఇవ్వబడును. సెల్: 90304 21848, 93910 24035 [L-793047]

SERVICES

■బ్యూటీస్ బ్యూటీపార్లర్ **Opp.** సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి.: 2347011. [NA-5091]

ASTROLOGY

■ దివ్యసాయి జ్యోతిష్యాలయం : విద్య, ఉద్యోగం, వ్యాపారం, అనారోగ్యం, ఇంట్లో శాంతి, మనశ్శాంతి లేకపోవడం.రవిశంకర్ సిద్ధాంతి గారిని సంప్ర॥ శ్రీ జ్యోతిష్యం వాటిని పరిష్కారం చూపబడును. ఫోన్: 91102 35188 [V-6069]

BUSINESS OFFER

■మంచి ఆదాయంతో పాటుగా గుర్తింపు, గౌరవము మరియు Work Satisfaction కోసం వెతుకుతున్న ఉత్సాహవంతులకి ఒక చక్కని అవకాశం. సంప్ర: **9032707715.** [T-1934]

CHANGE OF NAME

■I, D.A.A DORABABU, S/o D.A.A PEDDA BABU, residing at 16-10-149/1 Muthyalapalem, Nellore, changed name to DAGGUPATI HARSHILL before notary SK. MAHABOOB SAHEB on 24-09-2018. [HA-9541]

GOLD FINANCE

■బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786670]

MARRIAGE SERVICE

■రెడ్డి పెళ్ళి సంబంధాలు, ముస్లిము పెళ్ళి సంబంధాలు NRI,Doctors,Software,Govt ఉద్యోగులు కొరకు, రెండవ పెళ్ళి ముస్లిము మరియు రెడ్డి కొరకు సంప్ర: 95508 43757, 94409 34995. [NA-5292]

TOURS & TRAVELS

■గంగపుష్కరాలకు A/Cబస్సుయాత్ర: ఒరిస్సా, బీహార్, ఉత్తరప్రదేశ్‌లోని పుణ్యక్షేత్రాలు చూచుటకు తే 12-4-23. 15రో॥ 9నైట్ హాల్ట్స్, భో॥ రూ॥తో సహా 1టి॥ రూ 22,500/-. రైలు యాత్ర అమర్‌నాథ్‌కు తే 5-7-23. 16రో॥ భో॥టి॥ 1టి॥ రూ 26,000/-. సంప్ర: బొబ్బల శేషయ్య. సెల్: 98665 27640. [NA-2405]

OLD AGE HOME

■నిర్మలా ఓల్డ్ ఏజ్ హోం, రిటైర్డ్ ఉద్యోగులకు, పెద్దలకు, ఫిజియో థెరపి వారికి వసతి. మంచాన ఉన్న వారికి ఆయాల సేవలు, డయాబెటిస్ నియంత్రణకై మిల్లెట్స్‌తో కూడిన డైట్ ప్లాన్ మా ప్రత్యేకత. సెల్: 63014 25625. [NA-10462]

RHEUMATOLOGY

■డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలిజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045. [T-753]

WANTED

■ **Wanted Teachers (F) with Min2Years** Experience to Teach 1 to 10th Classes. Contact: 93923 31472. [NA-11367]

■ **Required Experienced Staff Nurses** (M/F). Driver(M), Pharmacist(F/M)-2No. Contact: 9346239239. [N-1216387]

■ **Wanted Store Incharge Attractive** Salary Qualification, Any Degree Mtblifts PrivateLimited,Nellore.Cont:9100174777 [N-1226210]

■ **Wanted Graduates (B.Com, B.Sc for** Office Work in a Factory Near Manubolu (Ladies Frist Preference). Contact: 95027 38983. [N-1159042]

■ **Varalakshmi Automobiles (P) Ltd.,** (TATA Cars Division) requires 1) CX Manager: Graduate with min. 8 yrs. exp.2) Team Leader : Graduate with 2 Yrs.exp3)SalesExecutives:Degree/Inter. Location: Atmakur, Buchireddy palem.4) Asst.Accounts Manager : B.com/M.com with 6 yrs exp.5) Accounts Executives-3: B.com/M.com.6)SR.Executive Accounts-2 with 2 yrs Exp.7)System Operators: Graduate.Send resumes to:vlautohr@ gmail.com Contact:7337320151,8096696647. [NA-567]

■ **D.S.Dhaba & Garden Restaurant** నందు Monthly Salary based వెయిటర్స్ కావలెను. సంప్రదించండి: 95507 19294. [N-1159046]

■నెల్లూరు ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ మరియు హోటల్‌కు టెలీకాలర్స్ మరియు మార్కెటింగ్‌ఎగ్జిక్యూటివ్స్, హోటల్‌స్టాఫ్(M/F) కావలెను. సంప్రదించండి: 96666 46659. [NA-1216383]

LOSS OF PASSPORT

I, **SHAIK DHIL SHAR** W/o. SHAIK KHAJAMODDIN Residing of Pallipalem, Iskapalem, Buchireddypalem, Town & Mandal, SPSR Nellore dt, AP. I have lost my passport bearing **No. R2818220** While I was return travel from Nellore to Buchireddypalem by RTC Bus on **21-12-2022.** If Anyone found please inform at the above address.

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-781829]

■ **NRI** తల్లిదండ్రులను, వృద్ధులను వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్లు కావలెను. Salary 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561 [B-834]

■రామలింగాపురంలో ఉండుటకు వాచ్‌మ్యాన్ కావలెను. (భార్య భర్తలకు ప్రాధాన్యత). సంప్రదించండి: 76710 00100, 76720 00200. [N-1159044]

■ప్రముఖ కార్పొరేట్ కంపెనీలో పని చేయుటకు లేడి అసిస్టెంట్ జనరల్ మేనేజరు మరియు 4వీలర్ డ్రైవింగ్ తెలిసి జంట్ అసిస్టెంట్ మేనేజర్ కావలెను. సంప్ర: 96523 97712,96523 97717. [N-1226113]

■వెంకటేష్ ఆటో ఫైనాన్స్‌లో పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్‌లు,ఆఫీస్‌స్టాఫ్‌కులేడీస్‌స్టాఫ్‌కావలెను. ఆత్మకూరు పనిసరప్రాంతాల వారిగా ప్రాధాన్యత ఇవ్వబడును.8106277859, 7337017246. [NA-1159048]

■వెయిటర్స్, వంటమాస్టర్స్ మా హోటల్‌కు అనుభవం కల వెయిటర్స్, ఆపం వేయు మాస్టర్ కావలెను. రోషన్ ఫుడ్స్, BSNL ఆఫీస్ ప్రక్కన, లీలామహల్‌రోడ్,నెల్లూరు.సంప్ర:93900 56342. [NA-2410]

■మా సంస్థ నందు పని చేయుటకు Telecallers (F), Anchors(F), Lady BackGround Voice మరియు PRO's కావలెను. Salary+Incentives కలవు. సంప్రదించండి:9160200300. [NA-2812]

■నెల్లూరు ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీసు నందు పని చేయుటకు కంప్యూటర్ అనుభవమున్న లేడీ టెలికాలర్ కావలెను. వివరములకు సంప్రదించండి:9000938989, 9553550499. [NA-1655]

■ప్రముఖ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ నందు పని చేయుటకు డ్రైవర్లు కావలెను. వివరములకు సంప్రదించండి: 96521 10589, 88016 29180. [N-1159047]

■అకౌంట్ సెక్షన్‌కు **MS Office, MS Word** లో అనుభవం కలిగిన (పార్ట్‌టైం, ఫుల్‌టైం) లేడీస్ కావలెను. సంప్రదించండి: 94454 54786. [NA-21740]

■రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో పని చేయుటకు కొంత కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన స్త్రీ కావలెను. జీతం: 10,000. అంజలి రియల్ ఎస్టేట్స్, విజయమహల్ గేట్ సెంటర్, నెల్లూరు. సంప్ర: 7207000444. [NA-21745]

■**B.V** నగర్ సాయిబాబా గుడి నందు టికెట్స్ ఇచ్చేందుకుగుడిసంబంధించిన పనుల చేయుటకు కావలెను.బ్రాహ్మణులుప్రాధాన్యత. వివరములకు సంప్రదించండి: 9966377867, 9121503326. [NA-21750]

■**Airtel** ఆఫీసు కిసాన్ నగర్, నెల్లూరులో జాబ్ చేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ గల లేడీస్-2 వెంటనే కావలెను. జీతం8K+ఇన్‌సెంటివ్ 2000 వరకు. కొత్తవారికి ప్రాధాన్యత. 8639192162. [NA-21746]

■**NAJ** ట్రేడర్స్‌లో ఆన్‌లైన్ వర్క్ తెలిసిన అమ్మాయిలు కావలెను. మరియు స్కూటీ డ్రైవింగ్ తెలిసినవారు కూడా కావలెను. సంప్రదించండి: 62810 57416. [NA-10466]

■**KTM**బైక్ షోరూం నందు పని చేయుటకు లేడీస్ & జంట్స్ కంప్యూటర్ ఆపరేటర్స్ కం సర్వీస్ అడ్వైజర్స్ కావలెను. బయోడేటాతో సంప్ర. వేదాయపాళెం - నెల్లూరు. 70135 69269. [NA-1656]

■మామెడికల్‌షాపులోపనిచేయుటకు అకౌంటెంట్, సీనియర్‌సేల్స్‌మెన్,కంప్యూటర్‌ఆపరేటర్, CCTV పర్యవేక్షించేందుకు అనుభవం వున్న లేదా ఫ్రెషర్స్ ఫుల్/పార్ట్‌టైం కావలెను.సంప్ర: 90668 41841. [NA-572]

■శ్రీ మ్యారేజ్ కన్సల్టెన్సీ నందు పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. అడ్రస్: కొండాయపాళెంగేట్ ఎదురువీధి, నెల్లూరు. వివరములకు సంప్రదించండి:8885567277, 8985048177. [NA-5321]

■వివాహ సంబంధాల కొరకు సంప్రదించండి పేరయ్యలు, పేరమ్మలు కావలెను. వివరములకు సెల్: 73968 20595. [NA-11372]

■రాముస్ సూపర్ మార్కెట్ (గాంధీనగర్, కృష్ణచైతన్యస్కూల్‌దగ్గర)నందు పని చేయుటకు డేటా ఎంట్రీఆపరేటర్స్(Qlf:ఇంటర్/డిగ్రీ), సూపర్‌వైజర్స్ కావలెను. సంప్రదించండి: 98499 97918. [NA-562]

■కారు డ్రైవర్ కావలెను. ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పని చేయుటకు కారు డ్రైవర్ కావలెను. సంప్రదించండి: 70362 31356. [NA-21734]

■**JC**మొబైల్ షోరూం,**VRC** సెంటర్, నెల్లూరు నందు పని చేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను. జీతం: 10,000/- + ఇన్సెంటివ్స్. సంప్రదించండి: 91219 51957, 82978 63969. [NA-5370]

■హోటల్ స్టాఫ్, సప్లయిర్స్, పార్సిల్ స్టాఫ్ కావలెను. శ్రీ దుర్గా హోటల్, ఆత్మకూరు బస్టాండ్ దగ్గర, నెల్లూరు. వివరములకు సంప్రదించండి: 95507 10248, 77029 44257. [NA-5093]

■నెల్లూరు టౌన్‌లో ప్రముఖ ఆడిటర్ ఆఫీసు నందు పని చేయుటకు అకౌంట్స్, కంప్యూటర్ నాలెడ్జ్ కల్గిన స్టాఫ్ కావలెను. వివరములకు సంప్రదించండి: 95506 93808. [NA-21739]

■రియల్ ఎస్టేట్ ఆఫీసులో పని చేయుటకు కంప్యూటర్‌పరిజ్ఞానం కలిగిన లేడి సైట్‌ఇన్‌ఛార్జ్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం+ కమీషన్ ఇవ్వబడును. సంప్ర: 77807 68740. [NA-21737]

■నెల్లూరు,హరనాథపురం మెయిన్‌రోడ్‌లో **AMR** పెట్రోల్ బంకు నందు నైట్ షిఫ్ట్‌లో పని చేయుటకు పంప్ బాయ్స్ కావలెను. జీతం: 12,000/-. సంప్ర: 89852 64143, 94947 97343. [NA-5340]

■నెల్లూరు రైల్వేఫీడర్స్ రోడ్డులోని ప్రముఖ అక్వా కంపెనీలో పని చేయుటకు ఆఫీస్/ఇంటి పనికి హెల్పర్లు మరియు కార్ డ్రైవర్లు కావలెను. దంపతులకు ప్రాధాన్యత. సంప్ర: 94400 44875. [NA-5356]

■విజయకేర్ హాస్పిటల్, నెల్లూరు నందు పని చేయుటకు రిసెప్షనిస్ట్ (చదువు-డిగ్రీ), నర్సులు (అనుభవం ఉన్నా / లేకున్నా) ల్యాబ్ టెక్నీషియన్ కావలెను. సంప్ర:99485 45299, 99894 33567. [NA-11228]

■నెల్లూరు అక్షర ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ ఆఫీస్ నందు పని చేయుటకు 0-3సం॥ అనుభవం గల లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత: డిగ్రీ, బి.టెక్, పిజీ, జీతం: 10వేలు. సంప్ర: 92465 60000. [NA-5365]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ, చేతి వ్రాత ద్వారా ఓల్డ్ రికార్డ్స్ చూసి న్యూ రికార్డ్స్ రాయుటకు స్త్రీ/ పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000/-. ఫోన్: 72074 45296 [V-6066]

■ ప్రముఖ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ నందు పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. (2 Wheeler Must). సంప్ర: 9100671117, 6300006860. [T-9047]

■ బ్రాహ్మణ స్త్రీలు మాత్రమే: వంట మనుషులు - 25 వేలు, ట్యూషన్‌కు - 30 వేలు, ఇంటిపనికి : 15 వేలు, సంగీతపు టీచర్ - 25 వేలు. హైదరాబాద్. ఫ్రీ భోజనం + వసతి ✆ 98662 52220 / 98492 52220 [B-331]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని ₹3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520 [M-1190579]

■ భారతదేశంలో ప్రఖ్యాతి గాంచిన కంపెనీ నెల్లూరులో పనిచేయుటకు ఆఫీస్ ఇంచార్జ్ కావలెను. **Qualification** ఏదైనా డిగ్రీ, ✆ **9440351657.** [T-1196849]

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, దోస్త్ డ్రైవర్-3, హెల్పర్లు-5, జీతం: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1226251]

■ నెల్లూరు ఫిష్ కర్రీ తయారు చేయగల ఆడవంట మనిషి రెస్టారెంట్‌కి కావలెను. రూమ్ మరియు భోజనం సదుపాయం కలదు. ఫోన్ : 77603 27964 [V-10211]

■ అతి తక్కువ పెట్టుబడితో కంపెని నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి క్రొత్త రికార్డ్స్ వ్రాసినందుకు వారం వారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ : 8465843194 [G-387]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp, Dr, Q5th- డిగ్రీ. 10-30 వేలు జీతం, భో+రూం ఫ్రీ, Hyd, Ph: 799537 4999 [HA-998]

■ఉద్యోగం : - అకౌంటెంట్ అర్హత:- B.Com లేదా ఏదైనా Financial సేపద్యం డిగ్రీ. Tally నందు అనుభవం తప్పనిసరిగా ఉండాలి. ఉద్యోగ స్థలం:- Classic Print N Pack, మనుబోలు, పవర్ గ్రిడ్ దగ్గర ఇండియన్ ఆయిల్ బంక్ వెనుక, నెల్లూరు జిల్లా. సంప్ర: 8142896666. [NA-5369]

■ప్రముఖ ఫైనాన్స్ కంపెని, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఒంగోలు, చీరాల, అద్దంకి, మార్కాపురం, కందుకూరు, దర్శి, గిద్దలూరు బ్రాంచీలలో పనిచేయుటకు రికవరి ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: ఇంటర్ / డిగ్రీ. వ: 28సం॥ లోపు, టూవీలర్ తప్పనిసరి. సంప్ర॥ ✆ 98856 29535 [OA-745]

■మధుసూదన్ ఆటో ఫైనాన్స్ నందు పనిచేయుటకు అసిస్టెంట్ మేనేజర్ (జీ॥18to25వేలు)& బిజినెస్ కమ్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ (జీ॥10 to 15వేలు)గా అనుభవంగల వారు కావలెను. ఇంటర్వ్యూ తేది: 19.2.23. సం॥ ✆ 9298900999, 8886688944. [O-786938]

నిమ్మ ధరలు (కిలో)

పెద్దవి : రూ.56
సన్నవి : రూ.45
పండ్లు : రూ.20



నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్): 108
లేయర్ (లైవ్) : 75
బ్రాయిలర్ చికెన్: 192
బ్రాయిలర్ స్కిన్‌లెస్: 214
లేయర్ చికెన్ : 128